నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | అక్టోబర్ 25, 2024 | www.navatelangana.com

గ్రామసభలో ఉపాధి హామీ పనులు గుర్తించి తీర్మానం



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండల పరిధిలోని మీసన్‌పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో ఉపాధి హామీ పనులను గుర్తించినట్లు మండల ప్రత్యేక అధికారి, ఎంపీవో ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీసంపల్లి గ్రామ పరిధిలో 2025, 2026 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే ఉపాధి హామీ పనులను గ్రామస్తుల సమక్షంలో గుర్తించి తీర్మానించినట్టు తెలిపారు. గ్రామాల అభివృద్ధి దేశ ప్రగతికి పునాది అని, ఉపాధి హామీ పనులలో గ్రామ ప్రగతికి శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వినోద్, టిఏ ఆనంద్, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలు

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని గురుకులం రెసిడెన్సియల్ పాఠశాలలో ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అంజనేయులు మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల సంస్మరణలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్రహ్మణ్యచారి, పోలీస్‌లు లింగం, స్వామి, విద్యార్థులున్నారు.



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

26,27 తేదీల్లో

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

- జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు పిలుపు
- పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 26, 27 తేదీలలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ(ఎం) జిల్లా మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. ఈ నెల 26 ఉదయం గంటలకు 10 గంటలకు మహాసభ సందర్భంగా ధర్నా చౌక్ నుండి ర్యాలీ రైల్వే స్టేషన్ మీదుగా రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో బహిరంగ సభ కొనసాగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, టి.జ్యోతి, పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్వీ రమ హాజరవుతారని తెలిపారు. బహిరంగ సభ అనంతరం ప్రతినిధుల సభ కొనసాగు తుందని తెలియజేశారు. దేశ రాజకీయా లలో సీపీఐ(ఎం) కీలక పాత్ర పోషిస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసునని వివరించారు. దేశానికి ఇరుసు లాంటి వ్యవసాయరంగం సంక్షోభంలోకి నెట్టివేసే చట్టాలను కేంద్ర ప్రభుత్వం తెస్తే దేశంలోని రైతు, వ్యవసాయ కార్మిక, సంఘాలను కలుపుకొని పోరాట కూటమిని ఏర్పాటు చేసి ప్రభుత్వంపై పోరాటం చేయడానికి పిలుపునిచ్చారని, అందులో భాగమే 14 నెలల పాటు కొనసాగిన రైతు పోరాటమని తెలిపారు. 750 మంది రైతులు ఈ పోరాటంలో ప్రాణాలు కోల్పోయారని వివరించారు. చివరకు కేంద్ర ప్రభుత్వం ఈ పోరాటానికి మెడలు వంచక తప్పలేదని అన్నారు. మొదటిసారిగా తలొగ్గి చేసిన చట్టాలను వెనక్కు తీసుకున్నదన్నారు. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ రాతపూర్వకంగా హామీ ఇచ్చిందని, ఇది ప్రపంచంలోనే సాధించిన సమరశీల పోరాట విజయం ఘనత అన్నారు. అలాగే కార్మికుల సంక్షేమం కోసం 44 చట్టాలుగా ఉన్న వాటిని 4 కోడ్‌లుగా మార్చి అభద్రతలోకి కార్మిక వర్గాలకు నెట్టివేసిన మోడీ ప్రభుత్వంపైన చట్టసభలోపల, బయట సీపీఐ(ఎం) అనేక పోరాటాలు చేసిందన్నారు. నిజామాబాద్ జిల్లా మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్‌గౌడ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ అంటే గడ్డి తీయడం..

రాళ్లు ఎత్తడమా..?

- 'ఏక్ స్టేట్-ఏక్ పోలీస్' వ్యవస్థ ఏర్పాటు చేయాలి
- రోడ్డెక్కిన పోలీస్ కుటుంబాలు..

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పోలీసు ఉద్యోగమంటే గడ్డి తీయడం.. రాళ్ల ఎత్తడమేనా అని ఏడో బెటాలియన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ కుటుంబీకులు ప్రశ్నించారు. గురువారం 44వ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఏడో బెటాలియన్ మేయిన్ గేట్ వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. 'ఏక్ స్టేట్-ఏక్ పోలీస్' వ్యవస్థను ఏర్పాటు చేయాలంటూ ప్లకార్డులు చేతప ట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలు వురు టీజీఎస్పీ కానిస్టేబుల్ల భార్యలు, కుటుంబీకులు మాట్లాడుతూ.. 8 గంటలకు మించి పని చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. బెటాలియన్ పోలీసులకు ఐదేండ్లు ఒకే దగ్గర పోస్టింగ్ ఇవ్వాలని, టీజీఎస్పీ బెటాలియన్‌కు చెందిన పోలీసులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, వారు నెలలో 4 రోజులు మాత్రమే ఇంటికి వస్తున్నారన్నారు. గతంలో 15 రోజులు విధులు నిర్వర్తించినా.. నాలుగు రోజుల సెలవులు ఉండేదని, ఇప్పుడు మార్పులు చేర్పులు చేయడంతో కుటుంబంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. వారితో బెటాలియన్‌లో గడ్డి తీయిస్తున్నారని, రాళ్ల మోయిస్తున్నారని చెప్పారు. మూడు నెలలకోసారి పోస్టింగులు మార్చడం వల్ల పిల్లల చదువులకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయని వాపోయారు.



కానిస్టేబుల్ కుటుంబాలకు సముదాయిస్తున్న పోలీస్ అధికారి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీస్ కుటుంబం నుంచి వచ్చారని, తమకు న్యాయం చేయాలని కోరారు. డేబైడే డ్యూటీలు వేయాలని, బెటాలియన్‌లో లేబర్ పనులు చేయించవద్దని, జోనల్ వ్యవస్థ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హెడ్ కానిస్టేబుల్ నుంచి కానిస్టేబుల్‌గా రివర్షన్ పెట్టుకున్న వారికి ఇవ్వాలని, కానిస్టేబుల్‌గానే ఉంటే 10-12 ఏండ్లకు ఈఆర్‌కు వెళ్లే అవకాశం ఉంటుందని వారన్నారు. ఎక్కడైనా కంపెనీ వెళ్ళినప్పుడు మెస్‌ను పూర్తిగా తొలగించాలని, రికార్డు పర్మిషన్లను రద్దు చేయాలని, డిస్టిక్ లేవల్‌లోనే కంపెనీలను ఏర్పాటు చేయాలని, డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్‌కు అటాచ్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. డ్యూటీల విషయంలో కింది స్థాయి ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నారని వారు ఆరోపించారు. అలాగే పోలీసు ఉద్యోగుల పనిభారాన్ని 8గంటలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, కర్నాటక తరహాలో ఎన్నికల హామీల్లో రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగా తెలంగాణలో ఎక్ పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి తాము ఇతర బెటాలియన్‌లో శాంతియుతంగా ధర్నా చేస్తే.. కొందరి తమ భర్తలను సస్పెండ్ చేశారని, వారి సస్పెన్షన్‌ను రద్దు చేయాలని పేర్కొన్నారు. దాదాపు 3 గంటల పాటు రహదారిపైనే కూర్చుండటంతో మహిళ కానిస్టేబుల్లు వారిని లేపే సమయంలో కొందరికి గాయాలైనట్టు వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఏడో బెటాలియన్ ఇంచార్జీ కమాండెంట్ సూరేష్, నిజామాబాద్ ఏసీపీ, సిఐ మల్లేష్‌తో పాటు డిచ్‌పల్లి, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పోలీస్ కుటుంబీకులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. 'మీ డిమాండ్లను రాతపూర్వకంగా అందజేస్తే తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం' అని హామీనివ్వడంతో వారు ఆందోళన విరమించారు.

అసెంబ్లీలో మాట్లాడుతా : కేటీఆర్



టీజీఎస్పీ కానిస్టేబుల్స్ కుటుంబీకులతో మాట్లాడుతున్న కేటీఆర్

బెటాలియాన్ పోలీసుల సమస్యలపై తాను అసెంబ్లీలో మాట్లాడుతానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న కేటీఆర్.. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని 7వ బెటాలియన్ ఎదుట 44వ జాతీయ రహదారిపై పోలీస్ కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న ఆయన.. పోలీస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చేస్తున్న వారికి తమ పూర్తి సంఘీభావం తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ పోలీస్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు మద్దతుగా ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. అసెంబ్లీలో ఈ సమస్యలపై మాట్లాడతానని హామీనిచ్చారు. అనంతరం బెటాలియన్ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కరించకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు.

విద్యుత్ ధరలు, క్రాస్ సబ్సిడి సర్చార్జీలపై బహిరంగ విచారణ



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సి) వారు నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్) ప్రతిపాదించిన 5వ నియంత్రణ కాలానికి (వార్షిక సంవత్సరం 2024-25 నుంచి 2028-29 వరకు) డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం సమగ్ర ఆదాయ ఆవశ్యకత, వీలింగ్ చార్జీలు, 5వ నియంత్రణ కాలానికి (వార్షిక సంవత్సరం 2024-25 నుండి 2028-29 వరకు) రిటైల్ సప్లయి వ్యాపారస్త సమగ్ర ఆదాయ ఆవశ్యకత, 2024-25కి రిటైల్ సరఫరా ధరలు, క్రాస్ సబ్సిడి సర్చార్జిలపై సమీకృత కలెక్టరేట్‌లోని జిల్లా కార్యాలయాల సముదాయంలో సమావేశ మందిరంలో బహిరంగ విచారణను గురువారం నిర్వహించారు. ముందుగా టిజి ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి కంపెనీ సమగ్ర సమాచారాన్ని టిజిఈఆర్సీ చైర్మన్ తన్నీరు శ్రీరంగరావు, మెంబెర్ ఫైనాన్స్ బి.కృష్ణయ్య, మెంబెర్ టెక్నికల్ యం.డి. మనోహర రాజు వినియోగదారులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. '2024-25 సంవత్సరానికి రిటైల్ సరఫరా టారిఫ్ ప్రతిపాదనలు ఎల్‌టి వినియోగదారులకు ఎనర్జీ ఛార్జీలు పెంచలేదు. ఎక్కువ మంది హెచ్‌టీ-11 కేవి వినియోగదారులకు విద్యుత్ చార్జీలలో పెరుగుదల లేదు (97 శాతం), రాష్ట్రంలో ఈవి స్వీకరణను ప్రోత్సహించడానికి ఎల్ టి-ఈవి ఛార్జింగ్ స్టేషన్లకు స్థిర ఛార్జీలు '0' (సున్నా) చేయబడ్డాయి. హెచ్‌టీ వినియోగదారులకు స్థిర చార్జీలలో స్వల్ప పెరుగుదల ప్రతిపాదించారు. నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ వినియోగించే గృహ వినియోగదారులకు స్థిర వ్యయాల పెరుగుదల హెచ్‌టీ 33 కెవి, 132 కెవి వినియోగదారుల విద్యుత్ చార్జీలను 11 కెవి వినియోగదారుల విద్యుత్ చార్జీలతో హేతుబద్దీకరణ చేయడమైనది. ఎల్.టి., గృహ వినియోగం 300 యూనిట్ల కంటే ఎక్కువ వినియోగించే వినియోగదారులకు స్థిర చార్జీలను రూ.40 కెవిల చొప్పున పెంచాలని ప్రతిపాదించడమైనది.' అని వారు తెలిపారు.



బహిరంగ విచారణలో పాల్గొన్న ఎమ్మెల్యే, అధికారులు

రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలి

- మహిళా సంఘాలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలి
- కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-దోమకొండ/బీబీపేట్



మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సాంప్రదాయ పంటల సాగుతో పాటు పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మాచారెడ్డి మండల కేంద్రంలోని డ్రాగన్ పండ్లతోట, కొత్తపల్లి గ్రామంలోని నర్సరీ, సోమార్‌పేట్‌లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, లక్ష్మీరావులపల్లిలోని డైరీఫాంను ఆయా శాఖల అధికారులతో గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ.. రైతులకు తక్కువ నీటి వినియోగం, తక్కువ పెట్టుబడి, తక్కువ కాలంలో ఎక్కువ సంపాదన కలిగిన డ్రాగన్ ఫ్రూట్స్ పంటల సాగుపై అవగాహనా కల్పించాలని సూచించారు. ఎకరం భూమిలో పండిస్తున్న 2 టన్నుల డ్రాగన్ ఫ్రూట్‌ను ఇప్పటి వరకు అమ్మి 3 లక్షల రూపాయలు సంపాదించామని రైతులు తెలిపారు. మహిళా సంఘం నుంచి 3లక్షల రూపాయలు రుణం తీసుకుని డ్రాగన్ ఫ్రూట్ సాగుచేస్తున్నట్టు తెలిపారు. ఒకసారి పంటను వేస్తే 20 సంవత్సరాల పాటు పంట వస్తుందని తెలిపారు. కొత్తపల్లిలోని పట్టు పురుగుల యూనిట్‌ను పరిశీలించి, గ్రామంలో నాలుగు ఎకరాల భూమిలో కూరగాయలు, పండ్లు, చేపల పెంపకం చేపడుతున్న బోడ శ్రీకాంత్ తన తల్లి పేరున మహిళా సంఘం నుంచి లక్ష రూపాయలు రుణం తీసుకుని పంటల సాగు చేసున్నామని తెలిపారు. సంవత్సరానికి సుమారు 5 నుంచి ఆరు లక్షల రూపాయలు సంపాదిస్తున్నామని, తన కుటుంబ సభ్యులే పనులు చేస్తున్నారని కలెక్టర్‌కు తెలిపారు. సొమార్‌పేట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. వరి ధాన్యాన్ని ఆరబెట్టి కేంద్రానికి తీసుకువచ్చే విధంగా రైతులకు తెలియజేయాలన్నారు. గ్రామంలో గోదాం నిర్మాణానికి మహిళా సంఘానికి భూమి కేటాయించాలని గ్రామస్తులు కోరారు. అనంతరం మాచారెడ్డి గ్రామంలో మహిళా సంఘం నుంచి, బ్యాంక్ లింకేజ్ కింద 3.75 లక్షల రుణం తీసుకొని సారీ సెంటర్, చెప్పుల దుకాణం నడిపిస్తున్న తస్లీమా బేగం దుకాణాన్ని కలెక్టర్ సందర్శించి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. లక్ష్మీరావులపల్లె గ్రామంలోని తుమ్మ రవళి మహిళా సంఘం నుంచి రుణం తీసుకొని పాల ఉత్పత్తి, వ్యాపారం ప్రారంభించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజూ 12 లీటర్ల పాలు తీస్తున్నామని, ప్రతీ పది రోజులకు రూ.7500 సంపాదిస్తున్నామని తెలిపారు. బ్యాంకు లింకేజ్ ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆదాయ మార్గాలు ఎంచుకొని ఆ దిశగా వ్యాపారాలు నిర్వహించుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ రంగనాథ్‌రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి, శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహారావు, తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వలసొచ్చిన బాతులు

- తిరుపతి నుంచి రెంజల్ మండలానికి

నవతెలంగాణ-రెంజల్

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా నుంచి బాతులు రెంజల్ మండలానికి వలసొచ్చాయి. అక్కడ మేత కరువవడంతో రెంజల్ మండలానికి బాతులను తీసుకు వచ్చామని బాతుల యజమానులు పేర్కొన్నారు. రెంజల్ మండలంలో వరి కోతలు పూర్తవుతుండడంతో పంట పొలాల్లో పడిన ధాన్యం గింజలే వాటికి ఆహారం. అందులో భాగంగా ఆ పంట పొలాల్లోనే వాటిని మేపుతారు. వరికోతలు పూర్తికాగానే వారు వందలకొద్దీ బాతులను పంట పొలాల్లో తీసుకువచ్చి మేతను అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం వరి కోతలు పూర్తికాగానే ఇక్కడికి వచ్చి బాతులకు రక్షణ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు బాతుల గుడ్లను జమ చేస్తూ.. మూడు, నాలుగురోజుకోసారి వాటిని తిరుపతికి తరలిస్తామని బాతుల యజమానులు తెలిపారు. బాతు గుడ్లకు అక్కడ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని వారు పేర్కొన్నారు.



ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ పత్రాలు అందజేత



నవతెలంగాణ-పిట్లం

ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు పత్రాలను స్థానిక తహసీల్దార్ వేణుగోపాల్, ఎంఈఓ దేవిసింగ్‌కు అందజేసినట్లు పిఆర్‌టియు రాష్ట్ర సహాధ్యక్షులు సంతోష్‌రెడ్డి గురువారం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రమణరావు, ఉపాధ్యాయులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్‌లోపు సిలబస్ పూర్తికావాలి

- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్

నవతెలంగాణ-కోటగిరి



డిసెంబర్‌లోపు సిలబస్ పూర్తికావాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్ తెలిపారు. గురువారం కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం టాటా గ్రూప్ కంపెనీ బాలికల కోసం నూతన కోర్సులు ప్రవేశపెట్టిందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. డిసెంబర్‌లోగా సిలబస్ పూర్తి చేయాలని ఉత్తీర్ణత శాతం పెంచడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ కైసర్ భాష పాల్గొన్నారు.

కలుషిత నీటితో చేపలు మృత్యువాత

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని దొనకల్ గ్రామ చెరువులో కలుషితనీరు చేరి చేపలు మృత్యువాతపడుతున్నాయని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు. గురువారం చెరువులోని భారీ స్థాయిలో పెద్ద చేపలు చనిపోయి నీటిలో తేలడం చూసిన మత్స్యకారులు వాటిని ఒడ్డుకు తరలించే ప్రయత్నం చేశారు. గ్రామంలోని వ్యర్థ కలుషిత నీరు చెరువులోకి చేరడం ద్వారానే చెరువులో చాపలు పూర్తిగా చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తగు చర్యలు తీసుకొని, వ్యర్థ నీరు చెరువులోకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మత్స్య సహకార సంఘం సభ్యులు డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. చేపలు మృతిచెందడం పట్ల తాము ఉపాధి కోల్పోతున్నామని తెలిపారు.



కలుషిత నీటితో మృతి చెందిన చేపలు



జర్మన్ పార్లమెంట్ ప్రతినిధులతో ఎమ్మెల్యే భేటీ

నవతెలంగాణ-పిట్లం

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గానూ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన జర్మన్ పార్లమెంట్ వ్యాపార ప్రతినిధులతో స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు భేటీ అయినట్లు ఆయన వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహిం చిన రాష్ట్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, పథకాలు, ఉపాధి, పెట్టుబడులు తదితర అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మన్‌పల్లిలో ఎన్‌పీఆర్‌డీ

మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-బోధన్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పలువురు

సాలూర మండలంలోని కుమ్మన్‌పల్లి గ్రామంలో ఎన్‌పీ ఆర్‌డీ మహాసభల పోస్టర్లను జిల్లా అధ్యక్షులు గైని రాములు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్టోబర్ 25, 26 తేదీలలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర 4వ మహాస భలు నిర్వహించను న్నట్టు తెలిపారు. ఈ సభలకు రాష్ట్ర గ్రామీణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డి.సీ తక్క, సభ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌పిఆర్‌డి వెంకట్, వక్తలు ముత్తినేని వీరయ్య హాజరవుతారని తెలిపారు. కావున వికలాంగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగాధర్, తోకల నాగలక్ష్మి, ఆవుల సాయిలు, మంగలి సాయిలు, గోపి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నిజామాబాద్

2

శుక్రవారం | అక్టోబర్ 25, 2024 | www.navatelangana.com

పిడిఎస్‌యు అర్థ శతాబ్ది ఉత్సవాలకు తరలిన నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పిడిఎస్‌యు 50 సంవత్సరాల అర్థ శతాబ్ది సభకు గురువారం పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులు తరలివెళ్లారని పూర్వ విద్యార్థి, జిల్లా ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి దాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు విద్యారంగానికి ప్రత్యేకంగా 30శాతం నిధులు కేటాయించి దేశ అభివృద్ధిలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కొఠారి కమిషన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య జన్మ హక్కు అని ఆయన అన్నారు. శాస్త్రీయ విద్య సమ సమాజంతోనే సాధ్యమని, జార్జి, జంపాల, శ్రీహరి అమరత్వ స్ఫూర్తితో నేటి విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. డివిజన్ అధ్యక్షులు బి ప్రిన్స్ మాట్లాడుతూ ఉస్మానియా క్యాంపస్‌లో అర్థ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, శాస్త్రీయ విద్య కోసం, సమ సమాజం స్థాపన కోసం పిడిఎస్యూ పురుడు పోసుకుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు కైఫ్, ప్రకాష్, అరుణోదయ నాయకులు రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

పలు డివిజన్‌లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ నగరంలోని పలు డివిజన్‌లలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయో పర్యటించి తెలుసుకున్నారు. గురువారం 50వ డివిజన్ కార్పొరేటర్ బట్టు రాఘవేందర్, 35వ డివిజన్‌లోని కార్పొరేటర్ సుధర్‌తో కలిసి పర్యటించారు. ప్రజలు నేతృత్వంలో రోడ్లను కమిటీహాల్‌ను సందర్శించారు. కమిటీహాల్‌కు సంబంధించిన మిగతా పనులకుగాను ఎస్టిమేషన్ వేయించి ఫండ్ రిలీజ్ చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే 35వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రం సుధీర్ డివిజన్‌లో రోడ్లను డ్రైనేజీలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఇలాంటి సమస్యలు ఉన్న ఎట్టి పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఏఈ వినాయక కరీం, పావని శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహిపాల్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నేడు డిజిటల్ రేడియోగ్రఫీ ప్రారంభం

నవతెలంగాణ-కంఠేశ్వర్

రోటరీ జిల్లా 3150 గవర్నర్(తెలంగాణ ఆంధ్ర రీజియన్ ప్రాంతాల 100 క్లబ్బుల నకు సంబంధించిన) రో. శరత్ చౌదరి తన అధికారిక పర్యటనలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్‌నకు శుక్రవారం విచ్చేస్తున్నట్టు నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ కార్యాలయం నుండి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోటరీ గ్లోబల్ గ్రాంట్ సహకారంతో ఏర్పాటుచేసిన 28.30 లక్షల విలువగల నూతన డిజిటల్ రేడియోగ్రఫీ వ్యవస్థ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. తదనంతరం పత్రిక పాత్రికేయులతో చర్చ గోష్ఠి ఏర్పాటు చేసినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షులు బిరెల్లి విజయరావ్ తెలిపారు. సాయంత్రం స్థానిక జీజీ కాలశాల వద్ద నూతనంగా రోటరీ స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసి మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. సాయంత్రం ఏడు గంటలకు నాల్కల్ రోడ్డు నందుగల రోటరీ సర్వీస్ ట్రస్టులో పబ్లిక్ మీటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డిఎంహెచ్వో ఆస్పత్రి ఏడి హెచ్ఓడీలు, తదితర అధికారులు పాల్గొంటారని తెలిపారు.

రక్తదానం అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడుతుంది

- అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్)

నవతెలంగాణ-కంఠేశ్వర్

రక్తదానం అత్యవసర సమయాల్లో ప్రాణాలను నిలబెడుతుందని అదనపు పోలీస్ కమిషనర్ అడ్మిన్ కోటేశ్వరరావు తెలిపారు. గురువారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది చేసే రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకు ప్రాణదానం అవుతుందని, తలసేమియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటంలో తమ వంతు సహాయంగా రక్తదానం చేయడం అనేది ఒక సామాజిక కార్యక్రమం అని, ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. ఈ శిబిరంలో దాదాపు 49 మంది పోలీసు సిబ్బంది రక్తదానం చేశారన్నారు. ఈ శిబిరంలో ఆర్మ్‌డ్ రిజర్వు ఎసిపి నాగయ్య, ట్రాఫిక్ ఎసిపి నారాయణ, పోలీస్ యూనిట్ ఆఫీసర్ డా.సరళ, రిజర్వు ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్, శ్రీనివాస్, జిల్లా ప్రభుత్వ హాస్పటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజేష్, కర్ప రవీంధర్ (ట్రెజరర్), హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మెనేజర్లు రమాకాంత్, వెంకటసుభయ్య, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న పోలీసులు

7వ బెటాలియన్‌లో రక్తదాన శిబిరం

డిచ్‌పల్లి : మండల కేంద్రంలోని తెలంగాణ ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్ ఇంచార్జీ కమాండెంట్ యం.ఐ.సురేష్ ఆధ్వర్యంలో "పోలీస్ ఫ్లాగ్ డే" పోలీస్ అమరవీరుల వారోత్సవంలో భాగంగా యూనిట్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుపమ పర్యవేక్షణలో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వారి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఆఫీసర్స్, సిబ్బంది సుమారు (20) మంది స్వతాహాగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆర్.ఐ లు, పి.వేంకటేశ్వర్లు, బి. శ్యాంరావు, బి. వసంత్ రావు, ఆర్‌యస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

నర్రా పూర్ణచందర్రావు భౌతికకాయం మెడికల్ కళాశాలకు అందజేత



మెడికల్ కళాశాలకు పూర్ణచందర్రావు భౌతికకాయాన్ని అందజేస్తున్న కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కోటగిరికి చెందిన నర్రా పూర్ణచందర్రావు గురువారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. ఆయన భౌతికకాయం విద్యార్థుల ఉపయోగాలు ప్రభుత్వ మెడికల్ కళాశాలకు దానం చేశారు. ఆయన కుమార్తె పద్మజ, కుమారుడు శ్రీనివాసు ప్రగతిశీల యువజన సంఘం, మానవ హక్కుల వేదిక సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు మెడికల్ కళాశాలకు వెళ్లి భౌతికకాయాన్ని దానం చేశారు. ప్రగతిశీల యువజన సంఘం నాయకులు వనమాల సత్యం, పూర్వ నాయకులు నీలం సాయిబాబా, డి మల్లికార్జున్, మానవ హక్కుల వేదిక నాయకురాలు, వేములపల్లి అరుణ రేఖ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరణానంతరం కూడా విద్యార్థులకు పాఠం కావడానికి సమాజంలో చైతన్యం రావాలని బాడీలను మెడికల్ కళాశాలకు దానం చేయటానికి ఒక ఉద్యమంగా చేపట్టాలని ఆ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. గతంలో ఇదే మెడికల్ కళాశాలకు నర్రా రత్నకుమారి, పూర్ణచంద్రరావు సతీమణి పార్థివదేహాన్ని కూడా ఇవ్వటం జరిగింది.

మాజీ మంత్రికి స్వాగతం

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ జాతీయ రహదారి వద్ద మాజీమంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌కు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ ఆధ్వర్యంలో నాయకులు, రైతులు గురువారం ఘనంగా స్వాగతం పలికారు. కేటీఆర్ అదిలాబాద్ జిల్లాలో జరిగే రైతు ధర్నాకు వెళ్తుండగా మార్గమధ్యలో ఆర్మూర్ పట్టణంలో నాయకులు, ఆయను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

మంత్రి జూపల్లిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే



మంత్రిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ సచివాలయంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుని నిజామాఆద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ గురువారం కలిశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రావలిసిన టియుఎఫ్ఐడిసి, సిడిపి (టియుఎఫ్ఐడిసి, సిడిపి) నిధులు వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం అందజేసి కోరారు.

రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

- అఖిల భారత రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలని అఖిల భారత రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం మండల కమిటీ సమావేశం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సారా సురేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను, వరంగల్ డిక్లరేషన్ పేరుమీద ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా ఎకరాన పంటకు రూ.7500 ఇవ్వాలని అన్నారు. అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతుల అవసరం మేరకు గన్ని సంచులు సరఫరా చేసి, ప్రతి క్వింటాలకు అన్ని పంటలకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఈరోజు హామీలు మర్చిపోయి, మంత్రులు తల ఒక్క మాట మాట్లాడుతూ రైతాంగాన్ని మోసగిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో అఖిల భారత రైతు సంఘం మండల అధ్యక్షులు ఉట్నూరు బాలయ్య, కార్యదర్శి బి.అశోక్, బాల్ కిషన్, రాజేశ్వర్, వి.అశోక్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపును తిరస్కరిస్తున్నాం

- మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యుత్ చార్జీల పెంపును తాము తిరస్కరిస్తున్నామని, విద్యుత్ ఉత్పత్తిలో ఖర్చులు తగ్గించుకోలేక చార్జీలు పెంచుతామనడం సరైనది కాదని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో విద్యుత్ చార్జీల పెంపుపై నిర్వహించిన బహిరంగ విచారణలో ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ పాల్గొన్నారు. బహిరంగ విచారణ అనంతరం ప్రశాంత్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. యూనిట్ రూ.10గా ఉన్న ఫిక్స్‌డ్ చార్జీని రూ.50కి పెంచాలని నిర్ణయించారని, ఈ నిర్ణయంతో ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. 300యూనిట్లకుపైగా విద్యుత్‌ను వినియోగించే వారికే పెంపు వర్తిస్తుందని వారు అంటున్నారని, ఇది మామూలేనని అన్నారు. కరెంటు ఛార్జీలు పెంచడం లేదంటూనే ఫిక్స్ చార్జీలను పెంచుతూ భారం మోపుతున్నారన్నారు. ఈ నిర్ణయాన్ని ఒప్పుకోవద్దని తాము కమిషనర్‌కు విన్నవించినట్టు తెలిపారు.

పార్టీలు మారిన వారిని డిస్ క్వాలిఫై చేయాలి..

పార్టీలు మారిన వారిని డిస్ క్వాలిఫై చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేయడాన్ని తాము ఆహ్వానిస్తున్నామని, సీఎం రేవంత్, స్పీకర్ ప్రసాద్, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పార్టీమారిన వారిని డిస్ క్వాలిఫై చేసి ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో పోలీసు పాలన నడుస్తోందని ఆరోపించారు.

నేటికీ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలే..

ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో మధ్యవర్తులు దళారులకు రైతులు ధాన్యాన్ని అమ్ముకోవడం నష్టపోవడం జరుగుతుందన్నారు. ఒకవేళ దళారులు, రైతులకు డబ్బులు చెల్లించకపోతే ఎవరు బాధ్యత వహిస్తారని తెలిపారు. ప్రస్తుతం ధాన్యాన్ని 2300 క్వింటాలు ధర ఉందని, ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న దానికి రూ.500 బోనస్ కలిపి 2800 రూపాయలకు దాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో మృతి



నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని ఎస్ఐ బి.నరేష్ తెలిపారు. మండల కేంద్రంలోని వన్నెల్ బి చౌరస్తా వద్ద గురువారం గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడని అన్నారు. భిక్షాటన చేస్తూ జీవనం గడిపేవాడని, ఎవరైనా గుర్తిస్తే బాల్కొండ పోలీస్ స్టేషన్లో లేదా ఎస్ఐకి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

చెరువులో చేపపిల్లలు వదిలిన మాజీ ఎంపీటీసీ



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో మాజీ ఎంపిటిసి మద్దుల రమేష్ గ్రామంలోని చెరువులో చేపపిల్లలను గురువారం వదిలారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన చేపపిల్లలను గ్రామచెరువులో గంగపుత్రుల ఆధ్వర్యంలో వదిలారు. కార్యక్రమంలో కొలిప్యాక్ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు భాస్కర్, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కష్టంలో మేమున్నామని భరోసా

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోన సముందర్ గ్రామానికి చెందిన భూమేశ్వర్ ఇటీవల గల్ఫ్ దేశమైన కువైట్‌లో మృతి చెందారు. బతుకుదెరువు కోసం వెళ్లిన భూమేశ్వర్‌ది నిరుపేద కుటుంబం. ఈ విషయం తెలుసుకున్న

భీంగల్ కు చెందిన స్నేహ బృందం సభ్యులు గురువారం కోన సముందర్ లో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. కష్టంలో మేమున్నామని ఆ బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. వారికి మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్నేహ బృందం సభ్యులు క్రాంతి, నవీన్, వికాస్, సయ్యద్ రెహ్మాన్, మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-బాల్కొండ

మండలకేంద్రంలోని రెండుపడకల గదుల (డబుల్ బెడ్ రూమ్) రెండవ విడతకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ గురువారంతో ముగిసింది. డబుల్ బెడ్ రూమ్ కోసం ఈ నెల 17న ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణకు 460 మంది అర్జీదారులు దరఖాస్తు చేసుకున్నారని గురువారం ఎమ్మార్వో అడ్ప శ్రీధర్ తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ పొడిగింపుపై ఇంకా ఎలాంటి ఆదేశాలు రాలేవని అన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మెండోరా గ్రామానికి చెందిన నూకల విష్ణుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.60వేల సీఎంఆర్ చెక్కు కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్నారెడ్డి గురువారం అందజేశారు. ఈ సహాయాన్ని మంజూరు చేయించిన బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్‌కు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నరసయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు అనంతరావ్, డీసీసీ డెలిగేట్ కుంట రమేష్, పల్లె శేఖర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేశ్వర్గౌడ్, ఉపాధ్యక్షులు లింబాద్రి, చాకలి గంగాధర్ సత్యనారాయణ, పోషన్న, నరేందర్ కిష్టయ్య, గౌరు రాజన్న, దుమాల చిన్నయ్య, మేర సురేష్,అరె రాజన్న, బ్రిస్టల్ భూమన్న, నిమ్మల రాజేందర్ గౌడ్, గౌరు ప్రశాంత్, ముసిలి వెంకటేష్,రాకేష్ పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

నవతెలంగాణ-బాల్కొండ

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పెర్కిట్‌లోని ఎంఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేసినట్టు బాల్కొండ ఎస్ఐ బి.నరేష్ అన్నారు. రక్తదాన శిబిరంలో యువతి యువకులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేయాలని కోరారు. మండల కేంద్రం నుంచి బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మెడికవర్‌లో ల్యాప్రోస్కోపి ద్వారా అరుదైన శస్త్రచికిత్స

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రిలో ఓ యువతికి ల్యాప్రోస్కోపి ద్వారా ఎలాంటి కోతలు లేకుండా కుడి వైపు కిడ్నిని తొలగించారు. గురువారం నగరంలోని ఎల్లమ్మగుట్టలోని మెడికవర్ ఆసుపత్రిలో ప్రముఖ యూరాజిలిస్టు, ఎండ్రాలజిస్టు, లేజర్ సర్జన్ వైద్యులు ఎ.సతీష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలోని ఆటోనగర్‌కు చెందిన 28 ఏళ్ళ వివాహిత యాస్మిన్ బేగం తీవ్ర నడుమునొప్పి, ఇన్‌ఫెక్షన్, జ్వరంతో బాధపడుతూ తనను సంప్రదించారన్నారు. దీంతో ఆమెకు వైద్య పరీక్షలు, సిటిస్కాన్ నిర్వహించారు. అలాగే కిడ్నిల పనితీరు కోసం హైదరాబాద్‌లో టెస్టులు చేయించగా ఆమెకు కుడి వైపు కిడ్ని పనితీరు బాగాలేదని రిపోర్టులో తేలిందన్నారు. ఈ సమస్యతోనే యువతికి తీవ్రజ్వరం, ఇన్‌ఫెక్షన్, నడుము నొప్పి వస్తున్నట్టు గుర్తించామని తెలిపారు. సదరు వివాహితకు ల్యాప్రోస్కోపి ద్వారా పనితీరు బాగాలేని కుడి వైపు కిడ్నిని తొలగించడం జరిగిందన్నారు. ఎటువంటి కుట్లు లేకుండా కుడివైపు కిడ్నిని ల్యాప్రోస్కోపితో హెూల్ సర్జరీ ద్వారా తొలగించినట్టు తెలిపారు. ప్రస్తుతం వివాహిత ఆరోగ్యంగా ఉందన్నారు. ఒక కిడ్నితో కూడా అయిన మనిషి ఆరోగ్యంగా ఉండవచ్చని, కానీ ఆహార సూత్రలతో పాటు జీవనశైలిలో చిన్నపాటి మార్పులతో ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. ల్యాప్రోస్కోపి ద్వారా కిడ్నిని తొలగించడం నిజామాబాద్ జిల్లాలో మొదటిసారి అని వైద్యులు తెలిపారు. హైదరాబాద్‌లోనే ఇటువంటి సర్జరీలు తరుచూ నిర్వహిస్తుంటారని, ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రిలో ల్యాప్రోస్కోపి ద్వారా కీ హెూల్ సర్జరీ నిర్వహిస్తున్నామన్నారు. విలేకరుల సమావేశంలో మత్తు వైద్యులు వను, ఆసుపత్రి ఇంచార్జి స్వామి, డీఎంఎస్ యాజ్ఞ, మార్కెటింగ్ హెడ్ వినయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెడికవర్ డాక్టర్లు

అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తాం

- మేయర్ దండు నీతూ కిరణ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

అభివృద్ధి పనులు వేగవతంగా పూర్తి చేస్తామని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. గురువారం నగరంలోని 5డివిజన్లలో సుమారు రూ.50లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు నగర మేయర్ దండు నీతూ కిరణ్ భూమిపూజ చేసి ప్రారంభించారు. 8వ డివిజన్ గణేష్ నగర్ కాలనీలో 10లక్షలతో సీసీ రోడ్డు పనులు, 14 డివిజన్ డివిజన్లో 10లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు, కల్వర్ట్ పనులను, 30వ డివిజన్ మాజీ డిప్యూటీ మేయర్ మిర్మాజాజ్ అలీ ఏరియాలో చేపట్టే సీసీ రోడ్డు పనులను, 54వ డివిజన్ ముజాహిద్ నగర్‌లో చేపట్టే సీసీ డ్రైనేజీ పనులు, అదేవిధంగా 55వ డివిజన్ మాలపల్లి మస్జీద్ ముందర కాలనిలో చేపట్టే సీసీ డ్రైనేజీ పనులను 19వ డివిజన్‌లో 10లక్షల నిధులతో చేపట్టే సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ.. నగర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావలసిన బకాయిల విడుదలలో ఆలస్యం కావటం వల్ల అభివృద్ధి పనులను పరుగులు పెట్టించలేక పోతున్నామని అన్నారు. కేవలం మున్సిపల్ నిధులతో అభివృద్ధి కష్టతరమని నగర ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నిధుల విడుదలకు కృషి చేయాలనీ కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, స్థానిక కార్పొరేటర్లు విక్రమ్ గౌడ్, షకీల్, నసీర్, మీసాల సవిత శ్రీనివాస్, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్లు ముస్తాక్ అహ్మద్, సుదర్శన్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ సల్మాన్, వాజీద్, తదితరులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న మేయర్

నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి

- నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు
- మండల వ్యవసాయ అధికారి దేవిక



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

యాసంగి పంటలకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రసీదు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి దేవిక అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారిని దేవిక విత్తన ఎరువులు, పురుగుమందుల వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లైసెన్సు కలిగి ఉన్న విత్తన కంపెనీల వద్ద విత్తనాలు తీసుకొని రైతులకు అందించాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మితే సమాచారం ఇవ్వాలని కోరారు. లూజ్ బ్యాగ్స్ లేబుల్ లేనటువంటి బస్తాలు, నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే చట్టారిత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, డీలర్లు, పాల్గొన్నారు.

గల్ఫ్ మృతుల ఎక్స్‌గ్రేషియా విడుదలపై గల్ఫ్ సంఘాల కృతజ్ఞతలు

నవతెలంగాణ-రామారెడ్డి

తెలంగాణ ప్రభుత్వం గల్ఫ్ మృతులకు రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కలెక్టర్‌లకు నిధులు విడుదల చేసినందుకు రామారెడ్డి గల్ఫ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండా సురేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. 7 డిసెంబర్ 2023 నుంచి తెలంగాణకు చెందిన 160 మంది గల్ఫ్ కార్మికులు మృతి చెందినట్టు తెలంగాణ ప్రభుత్వం గుర్తించిందని పేర్కొన్నారు. రూ.6 కోట్ల 45 లక్షలు, 15 జిల్లాల కలెక్టర్‌లకు ఈనెల 21న నిధులు విడుదల చేశారని, కామారెడ్డి జిల్లాలో ఒక కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున, రూ.20 లక్షలు విడుదల చేశారని ఆయన పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నారై పాలసీపై బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపచేసి, గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలని సూచించారు.

ఉప్పల్వాయిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-రామారెడ్డి



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న సొసైటీ డైరెక్టర్స్

మండలంలోని ఉప్పల్వాయిలో వరి కొనుగోలు కేంద్రాన్ని వడ్లూరు ఎల్లారెడ్డి సొసైటీ ఆధ్వర్యంలో డైరెక్టర్లతో కలిసి చైర్మన్ సదాశివరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు గురజాల నారాయణరెడ్డి, రామ్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సిఈఓ బైరయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు బానిసైతే జీవితాలు దుర్భరం

- యాంటి నార్కో బ్యూరో జిల్లా ఇన్చార్జి సోమనాథ్



అవగాహన కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బోధన్

మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిసైతే జీవితాలు దుర్భరంగా మారుతాయని కావున వాటికి దూరంగా ఉండాలని యాంటి నార్కో బ్యూరో జిల్లా ఇన్చార్జి సోమనాథ్ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం వలన ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. గ్రామాలలో మాదక ద్రవ్యాల వినియోగం జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐ పూర్ణేశ్వర్, బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ, విద్యార్థులు, పాల్గొన్నారు.

బీడీ కార్మికులందరికి పింఛన్ ఇవ్వాలి

- ఎంపీడీవో కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-బీబీపేట్

బీడీ కార్మికులందరికి పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్‌టీయూ, శ్రామిక శక్తి బీడీ వర్కర్స్ యూనియన్, ఎఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మార్కండేయ దేవాలయం నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బహుళజన బీడీ కార్మిక సంఘం బిఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు యస్.సిద్దిరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అంజనేయులు, రాష్ట్ర నాయకులు నాగారపు యెల్లయ్య శ్రామిక శక్తి బీడీ వర్కర్స్ యూనియన్, ఎఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షురాలు అనూసుయ, రాష్ట్ర నాయకురాలు వెంకట లక్ష్మి, కుర్తి లింగం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌కు గురై ఆవు మృత్యువాత

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ధర్మారావుపేట్ గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఆవు మృత్యువాత పడిందని బాధితుడు గురువారం తెలిపారు. గ్రామానికి చెందిన బండి శ్రీను అనే రైతుకు చెందిన ఆవు తన వ్యవసాయ భూమి వద్ద మేత కోసం వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తగిలి మృతి చెందినట్టు తెలిపారు. ఆవు విలువ రూ.1లక్ష 60 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. బాధితునికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు కోరారు.

డబుల్ రోడ్డు పనులు పరిశీలన

నవతెలంగాణ-సదాశివనగర్

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు సదాశివనగర్ గ్రామ డబుల్ రోడ్డు పనులను పిఆర్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు పరిశీలించారు. మంగళవారం ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి రోడ్డు పనులను తొందరగా ప్రారంభించాలని ఆదేశించడంతో బుధవారం సంబంధిత అధికారులు పరిశీలించారు. గురువారం అధికారులతో రివ్యూ మీటింగ్ పెట్టి అతి త్వరలో డబుల్ రోడ్డు పనులు పూర్తి చేస్తానని ఎమ్మెల్యే చెప్పినట్టు తెలిపారు.

పోలియోను నిర్మూలిద్దాం

- ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

నవతెలంగాణ-మద్నూర్

అక్టోబర్ 24న గురువారం ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలియోను నిర్మూలిద్దామని ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు. పోలియోను నిర్మూలిద్దాం.. అందమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని తెలిపారు. పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు.

నాగిరెడ్డిపేట్ ట్రాన్స్‌కో ఏఈగా జ్యోతి



ఏఈ జ్యోతికి శుభాకాంక్షలు తెలుపుతున్న పలువురు ఉద్యోగులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండల ట్రాన్స్కో ఏఈగా జ్యోతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ట్రాన్స్కో ఏఈగా విధులు నిర్వహించిన మనోరంజన్ కామారెడ్డి జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు. విధుల్లో చేరిన ఏఈ జ్యోతిని మండల ట్రాన్స్‌కో అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ మహాసభ కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈనెల 28న ఎస్ఆర్ గార్డెన్‌లో జరిగే ఉమ్మడి జిల్లా సమావేశానికి మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా వస్తున్న సందర్భంగా ఈ పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు సత్తి గారిలక్ష్మి అన్నారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున మాదిగలు, మాదిగ ఉపకులాలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మైలారం బాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొత్తూరు యాదగిరి, పుల్లూరి పురుషోత్తం, గుండెల్లి కాశి రాములు, మండల అధ్యక్షుడు మాచారెడ్డి బట్టు రమేష్, రామారెడ్డి మహిళా అధ్యక్షురాలు లావణ్య, బాణాపురం బుజ్జి గాని రాకేష్, జాను తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవల్లో ఆలస్యం

- ఖాతాదారులు ఎక్కువ.. సిబ్బంది తక్కువ
- చుక్కలు చూస్తున్న బ్యాంకు వినియోగదారులు

నవతెలంగాణ-బీబీపేట్



బీబీపేట్ మండల కేంద్రంలో గల యూనియన్ బ్యాంకులో అధికారుల అలసత్వంతో వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అసలే గ్రామీణ ప్రాంతం. దీనికి తోడు ప్రతి రోజు బ్యాంకు ఖాతాదారులతో కిటకిటలాడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీతో సంబంధిత రైతులు లోన్ రెన్యువల్, మాఫీకి సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి, అలాగే పలువురు డబ్బులు వేసేందుకు, తీసేందుకుగానూ వస్తుంటారు. దాంతో బ్యాంకులో నిత్యం జనాలు కిక్కిరిస్తున్నారు. నిత్యం ఓ మార్కెట్ వాతావరణం సంతరించుకుంటుంది. దీనికి తోడు యూనియన్ బ్యాంకులో సేవలందించడానికి సరైన సిబ్బంది లేని కారణంగా వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి కారణం గ్రామీణ ప్రాంతాలలోని వినియోగదారుల లక్షకుపైగా ఖాతాదారులు ఈ బ్యాంకు సేవలను వినియోగించుకుంటున్నారు. కానీ సిబ్బంది కొరతతో ప్రజలు సమస్య ఎదుర్కోవాల్సి వస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో వినియోగదారులు డబ్బులు తీసుకునేందుకు వెళ్తే.. కనీసం ఒకరోజు సమయం కేటాయించాల్సి వస్తోంది. కేవలం మహిళా సంఘాల ఖాతాలు మాత్రమే 6వేలు ఉన్నాయి. దీనికి తోడు సేవింగ్, కరెంట్ అంతేకాకుండా ఇతర లోన్లకు సంబంధించిన ఖాతాలు మరెన్నో ఉన్నాయి. అలాగే ఒక లోన్‌కు సంబంధించిన దానిపై సంబంధిత అధికారులను సంప్రదించగా అధికారులు నిర్లక్ష్యంతో నెలల పాటుగా ఆయా షరతులను విధిస్తూ ఖాతాదారులను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా యూనియన్ బ్యాంక్ ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిని పెంచాలని ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- రేలారేరేలా ఫేమ్ రషీద్

నవతెలంగాణ-ఎడపల్లి

నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిస కాకూడదని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన చేతుల్లోనే ఉందని రేలారే రేలా ఫేమ్ రషీద్ అన్నారు. మండలంలోని జానకంపేట్ గ్రామంలోని గాంధీచౌక్ ప్రధాన కూడలి వద్ద సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో గంజాయి, గుట్కా, మత్తు పదార్థాలపై పాటల ద్వారా గ్రామ యువకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక వేదిక గాయకుల బృందం, స్థానిక గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న గాయకులు

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

- మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రమోటర్ కోట అబ్బయ్య

నవతెలంగాణ-ఎడపల్లి

మత్స్య కార్మికులు చెరువులలో విడుదల చేసిన చేప పిల్లలను కాపాడుకొని పెంచి పెద్దవిగా అయిన తర్వాత స్వయంగా చేపలను పట్టి మార్కెట్లో విక్రయించి ఆర్థికంగా ఎదగాలని మత్స్యకార్మిక సంఘం జిల్లా ప్రమోటర్ కోట అబ్బయ్య అన్నారు. దళారులకు విక్రయించకుండా స్వయంగా మత్స్య కార్మికులే జీవనోపాధికై పాటుపడాలన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని శివాలయం సమీపాన గురువారం ప్రభుత్వం ద్వారా చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎడపల్లి మండలంలోని జానకంపేట్, కుర్నాపల్లి, అంబం (వై) పోచారం, ధర్మారం, ఎడపల్లి, బోధన్ మండలం పెంటకలాన్ గ్రామాల (గంగపుత్ర సంఘం) సొసైటీ మత్స్యకారులకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేసిన చేప పిల్లలను పంపిణీ చేశారు. సుమారు రెండు లక్షల 48వేల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు జిల్లా ప్రమోటర్ కోట అబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హాయంలో మత్స్య కార్మికులకు చెరువులలో ఫిలాఫి చేప పిల్లలను సరఫరా చేయడం వల్ల మత్స్య కార్మికులు అనేక రకాలుగా ఆర్థికంగా నష్టపోయారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం నాసిరకం చేప పిల్లలు పంపిణీ చేయడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మత్స్య కార్మికుల కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన బంగారు తీగ, రవ్వట, బొత్స చేప పిల్లలను సరఫరా చేయడం హర్షనీయమన్నారు. చేప పిల్లలను చెరువులో విడుదల చేసి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎడపల్లి తహసిల్దార్ ధన్వాల్, ఎంపీడీవో శంకర్ నాయక్, జిల్లా ప్రమోటర్ కోట అబ్బయ్య, ఏడు గ్రామాల సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు, పాలకవర్గం కార్మికులు పాల్గొన్నారు.



చేపపిల్లలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వ్యవసాయ కార్మికులకు వెంటనే జీవన భృతి ఇవ్వాలి

- సీపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ

నవతెలంగాణ-కామారెడ్డి

వ్యవసాయ కార్మికులకు వెంటనే జీవన భృతి ఇవ్వాలని సీపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ అన్నారు. గురువారం సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకుల ముఖ్య సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ నేటికీ 50 శాతం కూడా పూర్తి కాలేదని, అనేక కోర్రీలు పెడుతుందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా ఇవ్వబోమని ప్రకటించడం రైతుల్ని మోసం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతు భరోసా ఖరీఫ్ పంటలకు, రబీ సీజన్‌కు ఎకరాకు రూ.15 వేలు రైతు ఖాతాలో ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు వెంటనే బ్యాంకు ఖాతాలో జమ చేయాలని అన్నారు.

- గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో ఉన్నటువంటి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు తెలియకుండా రైతుల పేరిట తీసుకున్న 20 కోట్ల వరకు రుణాలు ఏవైతే ఉన్నాయో ఆ రుణాలను రైతులకు చెల్లించని ఆ యజమాన్యంపై ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకొని మోసపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులను మొత్తాన్ని ఏకం చేసి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏ ప్రకాష్, కిషోర్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు జి.సురేష్, యువజన సంఘం రాష్ట్ర నాయకులు అన్వేష్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు

ఏఎన్‌ఎంలకు సన్మానం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేటలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఏఎన్ఎం భువనేశ్వర్, బదిలీపై గ్రామ ఏఎన్ఎంగా వచ్చిన పద్మకు గురువారం శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్‌రెడ్డి, గ్రామస్తులు బెస్త ఆనంద్, బాపురెడ్డి, నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నారెడ్డి రాజిరెడ్డి, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

జనగణనపై మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల వ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన సర్వేపై మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి కార్యాలయ సిబ్బందితో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనగణనపై నిర్వహించే సర్వే తదితర అంశాలపై వారికి పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వినోద్ ఉన్నారు.

పోలీస్ అమరవీరుల యాదిలో ఓపెన్ హౌస్

నవతెలంగాణ-కామారెడ్డి

పోలీస్ అమరవీరుల యాదిలో భాగంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ సూచనల మేరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఎస్ఐ రాజు తెలిపారు. పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్ విధానం, వెపన్స్, వాటి వాడకం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కళాశాల విద్యార్థులు, డిగ్రీ కళాశాల విద్యార్థులు, లెక్చరర్స్, దేవునిపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మంబోజిపేట్‌లో ఉపాధి హామీ గ్రామసభ



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి మదన్ మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని మంబోజిపేట్, కొండాపూర్ గ్రామాలలో ఉపాధి హామీ చట్టం గ్రామసభను గురువారం నిర్వహించారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మదన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం కింద 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి సామాజిక తనిఖీ బృందం సభ్యులు మూడు రోజులపాటు గ్రామంలో ఉపాధి కింద చేపట్టిన పనుల గురించి సామాజిక తనిఖీని ఇంటింటికి వెళ్లి చేశారు. మూడు రోజుల అనంతరం గురువారం గ్రామ సచివాలయంలో గ్రామస్తులు కూలీలు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. చేపట్టిన పనుల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సాయగౌడ్, డిఆర్‌పి స్వరం దిఫ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కలుపు మొక్కల నివారణపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న మేనేజర్ నరేష్

నవతెలంగాణ-సదాశివనగర్

రైతులకు ప్రధాన అవరోధం కలుపు మొక్కలు, ఇలాంటి కలుపు మొక్కల నివారణకు టోరి సూపర్ అనే గడ్డి మందు చక్కగా పనిచేస్తుందని ఇన్సెక్టిసైడ్ ఇండియా ఏరియా మేనేజర్ నరేష్ తెలిపారు. గురువారం మండలంలోని పద్మాజివాడి ఎక్స్‌రోడ్ గ్రామంలో రైతులకు కలుపు మొక్కల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయంలో చేపట్టే మెలకువల గురించి వివరించారు. ప్రత్యేకంగా మొక్కజొన్నలో కలుపు నివారణకు చేపట్టవలసిన విధానాన్ని తెలిపారు. ఇన్సెక్టిసైడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారు కలుపు నివారణకు కొత్తగా టోరి సూపర్ అనే గడ్డి మందును రైతులతో లాంచింగ్ చేసినట్టు తెలిపారు. ఈ మందు కలుపు మొక్కలను సమర్థవంతంగా నివారించి చక్కగా పనిచేస్తుందని తెలిపారు. ఎకరానికి 600 గ్రాముల టోరి సూపర్ గడ్డి మందును వాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సేల్స్ ఆఫీసర్ శ్రవణ్ గౌడ్, కంపెనీ ప్రతినిధులు, డీలర్ రైతులు, పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులలో కలిపి మొత్తం 18మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు సహకారంతో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ గురువారం పంపిణీ చేశారు. పేదవర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, 12వ వార్డు కౌన్సిలర్ నీలకంఠం 1వ వార్డు కౌన్సిలర్ అల్లం శీను, మాజీ జెడ్పిటిసి గయాజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు



కోటగిరి : పశువులకు టీకాలు ఇస్తున్న పశువైద్య అధికారి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేసినట్టు పశువైద్య అధికారి డాక్టర్ విట్టల్ గురువారం తెలిపారు. పశుసంపదను కాపాడడానికి ప్రభుత్వం ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలను అందజేస్తుందని, వీటిని స్థానిక రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పశు వైద్యాధికారి గంగరాజు, సిబ్బంది లక్ష్మణ్, సావిత్రి, నవీన్, గోపాల్ మిత్రులు భాస్కర్‌గౌడ్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : మండలంలోని ఎత్తొండ గ్రామంలో ఆవు, గేదె జాతి పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధినిరోధక టీకాల పంపిణీ డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. సీజనల్ వ్యాధులు కలగకుండా ముందస్తుగా పశువులకు టీకాలు వేయడం వల్ల పలురకాల ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయని డాక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఎల్ఓ మంజుల, విఏ సుధీర్‌గౌడ్, గోపాల మిత్ర రియాజ్, రాము, తుకారాం, సాయిలు, పశుపెంపకం దారులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కాంప్లెక్స్ పరిశీలన



కాంప్లెక్స్‌ను పరిశీలిస్తున్న పంచాయతీ రాజ్, ఏఈ

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కాంప్లెక్స్‌లకు వేలంపాట నిర్ణయించిన అనంతరం వాటి మరమ్మతుల కోసం పంచాయతీరాజ్ ఏఈ వినయ్ కుమార్‌తో కలిసి, గ్రామ కార్యదర్శి రాజేందర్‌రావు గురువారం పరిశీలించారు. ఒక్కొక్క కాంప్లెక్స్‌కు రూ.1800కిరాయి చొప్పున మూడు కాంప్లెక్స్‌లకు గాను 3600 ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఒక్కొక్క కాంప్లెక్స్‌కు 20వేల రూపాయల డిపాజిట్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కాంప్లెక్స్ శిథిలావస్థకు చేరుకోగా, మరమ్మతులకు గాను అయ్యే ఖర్చును కిరాయిలో తీసుకోవాలని కార్యదర్శి వారికి సూచించారు. ఆయన వెంట పిఆర్ఏఐ వినయ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
నిజామాబాద్
శుక్రవారం | అక్టోబర్ 25, 2024 | www.navatelangana.com

తాగునీటి సమస్యను తీర్చండి


వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

నవతెలంగాణ-ముప్కాల్
తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ కాలనీ వాసులు పంచాయతీ కార్యాలయ కార్యదర్శికి మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు వినతిపత్రం సమర్పించారు. ఇందిరమ్మ కాలనీలో పలు సమస్యలను సైతం కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. వారం రోజులుగా తాగునీరు అనుకున్న స్థాయిలో సరఫరా కావడం లేదని అన్నారు. అలాగే మిషన్ భగీరథ నీరు కూడా రావడం లేదన్నారు. చెత్తను సేకరించే గ్రామపంచాయతీ ట్రాక్టర్ కాలనీకి వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ వాసులు హన్మాండ్లు, రాజు, వసంత, రాజ్యలక్ష్మి, రేష్మ, తార, గంగామణి, విజయ, రాధ, సుజాత, పంచాయతీ సిబ్బంది తాహెర్, రాజారెడ్డి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగింపు

- పోలీసుల ఆధ్వర్యంలో పనులు


పనులు చేయిస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-మాక్లూర్
మండలంలోని దాస్ నగర్ నుంచి గాంధీనగర్ వరకు, రోడ్డుకు ఇరువైపులా మొలచిన పిచ్చి మొక్కలను స్థానిక ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నందువల్ల పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు కు ఇరువైపులా పనికిరాని పిచ్చి మొక్కలను బ్లేడు ట్రాక్టర్‌తో తొలగించారు. స్థానిక ప్రజలు పోలీసులను అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

టీయూకు న్యాక్ గుర్తింపు కోసం సిద్ధం కావాలి

- పరిపాలన భవనంలో విభాగాధిపతులతో సమావేశం
- వైస్ ఛాన్సలర్ టి.యాదగిరిరావు


మాట్లాడుతున్న వైస్ ఛాన్సలర్ టి.యాదగిరిరావు


మెయిన్ క్యాంపస్‌ను సందర్శిస్తున్న వైస్ ఛాన్సలర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి
ఉన్నత విద్యా సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆర్థికపరమైన మద్దతుకు న్యాక్ అక్రిడియేషన్ తప్పనిసరి అయిందని తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.యాదగిరిరావు పేర్కొన్నారు. గురువారం తెలంగాణ యూనివర్సిటీలోని పరిపాలన భవనంలో ఎగ్జిక్యూటివ్ హాల్‌లో యూనివర్సిటీకి చెందిన వివిధ విభాగాధి పతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు మాట్లాడుతూ.. యూనివర్సిటీ లో మౌలిక వసతుల కల్పనకు, బోధన సిబ్బంది, పరిశోధకులకు అవసరమైన ప్రాజెక్టుల నిర్వహణకు, ల్యాబ్‌ల ఏర్పాట్లకు విద్యార్థుల ఫెలోషిపులకు న్యాక్ గుర్తింపు అనివార్యమైందని ఈ విషయాన్ని అందరూ గుర్తించాలని సూచించారు. ఈ గుర్తింపు ద్వారానే యూనివర్సిటీలకు భవన నిర్మాణ గ్రాంట్లతో పాటు మౌలిక వసతుల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక మద్దతు పొందవచ్చన్నారు. సమావేశంలో తెలంగాణ యూనివర్సిటీ ప్రధానంగా ఏక్యూఏఆర్ రూపకల్పన గురించి సమగ్రంగా విభాగాధిపతులకు అవగాహన కల్పించారు. సమావేశంలో పాల్గొన్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి మాట్లాడుతూ అధ్యాపకులు అందరూ యూనివర్సిటీ అభివృద్ధిలో భాగం పంచుకొని ఉన్నతమైన న్యాక్ గ్రేడ్ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. న్యాక్ గ్రేడ్ పొందడం కోసం బోధన బోధనేతర సిబ్బంది తమ శక్తి వంచన లేకుండా విధిగా పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరతి, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ గంట చంద్రశేఖర్, కంట్రోలర్ ప్రొఫెసర్ అరుణ, ఐక్యూ ఏసీ డైరెక్టర్ డాక్టర్ అడికే నాగరాజు, వైస్ ప్రిన్సిపల్ డా.మావు రపు సత్యనారాయణ రెడ్డి వివిధ విభాగాల విభాగాధిపతులు ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ సంపత్, ప్రొఫెసర్ అంజనేయులు, ప్రొఫెసర్ లావణ్య, డాక్టర్ పాత నాగరాజు, డాక్టర్ ఏ.పున్నయ్య, డాక్టర్ భ్రమరాంబిక, డాక్టర్ రమణాచారి, డాక్టర్ లక్షణ చక్రవర్తి, డాక్టర్ ప్రసన్న శీల, డాక్టర్ ప్రసన్న రాణి డాక్టర్ జబీర్ అహ్మద్, డాక్టర్ వాసం చంద్రశేఖర్, డాక్టర్ శాంతాబాయి తదితరులు పాల్గొన్నారు.

మెయిన్ క్యాంపస్‌ను వైస్ ఛాన్సలర్ ఆకస్మిక సందర్శన

డిచ్‌పల్లి: తెలంగాణ యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్‌ను గురువారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల్లో తరగతి గదుల్లో బోధన జరుగుచున్న తీరును పర్యవేక్షించారు. విద్యార్థుల హాజరు శాతం మెరుగు పరుచుకోవాలని విభాగాధిపతులకు సూచించారు. అధ్యాపకులందరూ సమయపాలన పాటించాలని అనుమతితో మాత్రమే సెలవులను వాడుకోవాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని వైస్ -ఛాన్సలర్ టి యాదగిరిరావు పేర్కొన్నారు. ఈ తనిఖీలో వైస్ -ఛాన్స్ లర్ వెంట కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ ఆరతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మావురపు సత్యనారాయణ రెడ్డి, వివిధ విభాగాధిపతులు ఉన్నారు.

సీడ్ కమ్ ఫెర్టి డ్రిల్‌తో వరి సాగు లాభదాయకం

- డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ జిల్లా ఏరియా మేనేజర్ ఎర్ర లహరి



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
తక్కువ నీటితో వరి సాగు చేసే విధానాలను రైతులు అలవర్చుకోవాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ జిల్లా ఏరియా మేనేజర్ ఎర్ర లహరి అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీడ్ కమ్ ఫేర్టి డ్రిల్ తో వరి సాగు చేసే విధానాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎరువు, విత్తనాలు ఒకేసారి వేసుకునే సీడ్ కమ్ ఫేర్టి డ్రిల్ యంత్రంతో పొడి భూమిలో వరి పండించడం వల్ల సుమారు 15 నుండి 20 శాతం నీటిని ఆదా చేసుకోవచ్చన్నారు. తద్వారా కూలీల కొరతను కూడా అధిగమించవచ్చని సూచించారు. ఈ విధానం వల్ల నెలరోజుల సమయం ఆదా అవ్వడమే కాకుండా ఎకరాకు కేవలం 12 కిలోల విత్తనం సరిపోతుందన్నారు. వరుసలో విత్తనాలు వేయడం వలన వరి చేనుకు గాలి, వెలుతురు బాగా తగిలి చీడపీడల బెడద కూడా తగ్గుతుందన్నారు. అనంతరం సీడ్ కమ్ ఫెర్టి డ్రిల్ విధానంలో సాగు చేస్తున్న వరి పొలాలను సందర్శించారు. కార్యక్రమంలో సిఎఫ్ సనూత్న తరుణ్, రైతు మిత్రలు నిమ్మ రాజేశ్వర్, రమేష్, సంజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తిచేయాలి

- సీఈవో బి.ఉష


జెడ్పీ సీఈవోకు మొక్కను అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-భీంగల్ రూరల్
మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో గురువారం సందర్శించారు. ఈ సందరంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులను నిబంధన ప్రకారం ఖర్చు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో సంతోష్ కుమార్‌కు తెలిపారు. బాబాపూర్ పల్లె ప్రకృతి వనం నర్సరీని సందర్శించారు. అనంతరం లింబాద్రిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సూపరిండెంట్ శ్రీనివాస రావు సీనియర్ అసిస్టెంట్ నవీన్, ఎంపీఓ జావిద్, సూపరిండెంట్ భీమయ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రిన్స్, ఉపాధి హామీ ఎపిఓ నర్సయ్య, మండల కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మెన్

నవతెలంగాణ-ఏర్గట్ల
ఏర్గట్ల పీఏసీఎస్ లో సంఘ అధ్యక్షులు బర్మ చిన్న నర్సయ్య అధ్యక్షతన, కమ్మర్ పల్లి ఏఎంసీ చైర్మన్ పాలేపు నర్సయ్య చేతుల మీదుగా వరిధాన్యం కొనుగోలు కేంద్రం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు బర్మ చిన్న నర్సయ్య మాట్లాడుతూ... రైతులు తమ వరి దాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చే ముందు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ 17 శాతం మించకుండా చూసుకోవాలని అన్నారు. "ఎ"గ్రేడ్ రకానికి 2320 రూపాయలు, "బి"గ్రేడ్ రకానికి 2300 రూపాయల మద్దతు ధర ఉందని తెలిపారు. రైతులు తమ వెంట ఆధార్ కార్డు,పట్టాపాస్ బుక్, బ్యాంక్ ఖాతా జిరాక్స్ లను తీసుకుని సెంటర్‌కు రావాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, ఏఎంసీ డైరెక్టర్ కొరిపెల్లి లింగారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సిగసారం గంగారాం,తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ చైర్మన్ పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి,సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.

నేడు ఇంటర్ కాలేజ్ మెన్ సెలక్షన్స్

నవతెలంగాణ-డిచ్‌పల్లి
తెలంగాణ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ బాడ్మింటన్ మెన్ సెలెక్షన్స్ ను శుక్రవారం ఉదయం 7 గంటలకు తెలంగాణ యూనివర్సిటీ లోని క్రీడా మైదానంలో నిర్వహిస్తామనియూనివర్సిటీ డైరెక్టర్ స్పోర్ట్స్ డాక్టర్. జి. బాలకిషన్, ఆర్గనైసింగ్ సెక్రటరీ డాక్టర్ బి ఆర్ నేత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 26న ఉదయం 10.30 గంటలకు కబడ్డీ మెన్ సెలెక్షన్స్ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

గ్రామాల్లో దొంగల బీభత్సం

నవతెలంగాణ - భీంగల్ రూరల్
బుధవారం అర్ధరాత్రి సమయంలో బడా భీంగల్ గ్రామంలో దొంగలు పడ్డారు. గ్రామానికి చెందిన చిత్తరి లక్ష్మి ఇంటి తాళంపగులగొట్టి ఇంట్లో ఉన్న బీరువాను పగలగొట్టారు. వారి ఇంట్లో నుండి సుమారుగా మూడున్నర తులాల బంగారం ఆభరణాలు, కొంత నగదును దొంగలించారు. బాధితురాలు లక్ష్మీ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై జి. మహేష్ తెలిపారు.

రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- రాష్ట్ర మాజీ, మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
- శబరిమలకు పాదయాత్రలో జాగ్రత్తలు పాటించండి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-భీంగల్‌రూరల్
రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శబరిమల అయ్యప్పను ప్రార్థించాలని రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గం నుండి పాదయాత్ర గా శబరి బయలుదేరి కొంపల్లి చేరుకున్న భీంగల్ మాజీ ఎంపిపి మహేష్, ఇతర స్వాములను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గురువారం కలిశారు.శబరిమలకు పాదయాత్రలో జాగ్రత్తలు పాటించాలని స్వాములకు సూచించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మూడవ సారి ఎమ్మెల్యేగా వేముల ప్రశాంత్ రెడ్డి విజయం సాధిస్తే పాదయాత్ర గా శబరికి వస్తానని భీంగల్ మాజీ ఎంపిపి ఆర్మూర్ మహేష్ మొక్కుకున్నారు. మొక్కు చెల్లించుకోవడంలో భాగంగా స్వాములతో కలిసి ఆదివారం భీంగల్ మండలం చేంగల్ గ్రామం నుండి పాదయాత్ర ప్రారంభించారు. వారిని కొంపల్లి రామాలయంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కలిశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్విఘ్నంగా కొనసాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొంపల్లి రామాలయంకు పాదయాత్రగా చేరుకుంటున్న స్వాములకు ఎమ్మెల్యే భిక్ష ఏర్పాటు చేశారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-భీంగల్ రూరల్
ఇబ్రాహంపట్నం భూమేశ్వర్ కొనాసముందర్ గ్రామవాసి ఇటీవల కువైట్ లో హటాత్తుగా మరణించాడు. వారిది పేద కుటుంబం. భూమేశ్వర్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకొని స్నేహ బృందం భీంగల్ వారు వారి కుటుంబానికి సయ్యద్ రెహమాన్, క్రాంతి, నవీన్, మొహమ్మద్, వికాస్ ఆధ్వర్యంలో 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కష్ట కాలంలో మేము మీకు ఉన్నామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నరేష్, సుభాష్, సంజయ్, శైలేష్, చందు, రూమాన్, బన్నీ తదితరులు స్నేహ బృందం పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-ఆర్మూర్
మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి తపస్వి సేవ సంస్థలో గురువారం పాఠశాలలోని విద్యార్థులకు గోవింద్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ప్రీతి పావని మాట్లాడుతూ.. పాఠశాలలోని 82 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం గురించి వివరించి, అనారోగ్యంగా ఉన్న విద్యార్థులకు మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, జగ్జీవన్, స్టాఫ్ నర్స్ స్రవంతి, పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ శారద దిలీప్ కుమార్ సెక్రటరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఐటీయుసి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఏఐటీయుసి నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
ఏఐటీయుసి 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓమయ్య మాట్లాడుతూ.. భారతదేశంలో 1920 అక్టోబర్ 31న ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, కార్మికులకు కనీస వేతనాలు, పనిగంటలు, పని భద్రత ఉండాలని భారత దేశ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాడి చట్టాలు సాధించి పెట్టిన ఏకైక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్మికులు జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి ఉత్సవాల్లో కార్మికుల పోరాడి సాధించుకున్న 29 చట్టాల రద్దు పై, పని గంటల పెంపు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిన భూని కార్మిక వర్గాన్ని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు టి.చక్రపాణి అధ్యక్షత వహించగా నాయకులు హనుమాన్లు, దేవేందర్, అనిల్, పరుశురాం, కవిత, రాధా కుమార్, ప్రసాద్, సంపత్, స్వరూప, భారతి, సాయన్న, సాయిలు, సలీం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

- చైర్మన్ నోముల శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి
రైతులందరికీ గిట్టు బాటు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సహకార సొసైటీల అద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగిందని, రైతులందరు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని నల్లవెల్లి సహకార సొసైటీ చైర్మన్ నోముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో సొసైటీ వైస్ చైర్మన్ చెన్నబోయిన రమేష్, సీఈఓ తేజ గౌడ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండ్ల రాజన్న, సొసైటీ డైరెక్టర్లు, రైతులతో కలిసి కోనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నోముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్షా కాలం పంట సీజన్‌లో సన్న రకం వరి ధాన్యాన్ని అత్యధికంగా సాగు చేశారని తెలిపారు. రైతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.5 వందల రూపాయల బోనస్ మద్దతు ధర తో పాటు అదనంగా అందజేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు పిప్పర మురళి, పూధరి మనోహర్, విడిసి అధ్యక్షులు ఒడ్డే వెంకట్, క్యాషియర్ శశిధర్, సభ్యులు, క్యాషియర్ రాజన్న సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహారలోపమున్న పిల్లలను గుర్తించాలి

- జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని రసూల్ బి

నవతెలంగాణ-డిచ్‌పల్లి
పోషకాహారలోపంతో, తీవ్ర పోషకారహారలోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలను అంచనా వేయాలని, ఆ తర్వాత ఆకలి పరీక్ష చేయాలని, వారికి అదనపు ఆహారాన్ని ఇవ్వాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని రసూల్‌బి అన్నారు. గురువారం డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘనపూర్‌లోని మానవతా సదన్‌లో పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహార శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రసూల్‌బి మాట్లాడుతూ.. ఆకలి పరీక్షలో ఒకవేళ ఉత్తీర్ణుడు కాకపోతే వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు పంపించాలని, తల్లిదండ్రులు అదనపు ఆహారాన్ని అందజేసే విధంగా అంగన్వాడీ టీచర్, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్త పర్యవేక్షణలో అదనపు ఆహారాన్ని ఇచ్చే విధంగా చూడాలని తెలిపారు. మహిళా కమిషన్ సభ్యురాలు సుధాం లక్ష్మీ మాట్లాడుతూ.. సంరక్షణ శాఖ పరస్పర సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. మాతాజీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సామ్, మామ్ పిల్లలను గుర్తించి వారికి సరైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఇందల్ వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి వై శంకర్, అంగన్వాడి సూపర్వైజర్లు శోభ, ఆర్ .బి. ఎస్. కే. వైద్యాధికారి డాక్టర్ శివ, ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రైలు సదుపాయాలపై కేంద్ర మంత్రిని కలిసిన రాజ్యసభ సభ్యులు


నవతెలంగాణ-ఆర్మూర్
తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పార్టీల ఎంపీలతో సికింద్రాబాద్ రైలు నిలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం లోని రైలు సదుపాయల గురించి రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి చర్చించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ నుండి వరంగల్ మొదలైన పనులపై ఆరా తీశారు. రైల్వే ఆసుపత్రి సౌకర్యాలు పెట్టాలని సూచించారు. రైలు మార్గాలు, భూములను స్వాధీనం చేసుకోవడం నిజామాబాద్ నుండి కరీంనగర్ -వరంగల్ వాటి పై చర్చించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు


ఆర్మూర్: పశువులకు టీకాలు అందజేత

నవతెలంగాణ-విలేకరుల బృందం
మాక్లూర్ : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మంగళవారం పశు వైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 433 పశువులను టీకాలు వేయించారు. కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారిని డా. కిరణ్ దేస్ పాండే, ఉమామా సహెర్, ఇవి ఎల్ ఓ వినిత, జేవిఓ కల్యాణి, విఏ పాశా, గంగధర్, ఓఎస్ పుష్ప, హెచ్ఎ మహెశ్వరి, గోపాలమిత్ర సుధీర్ పాల్గొన్నారు.

(వేల్పూరు) ఆర్మూర్: మండల కేంద్రంలో గేదె, గోజాతి పశువులకు గురువారం ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఇంచార్జ్ మండల పశువైద్యాధికారి డాక్టర్ సంతోష్, సురేష్ , గంగాధర్, ఎల్ఎస్ఏ మౌలానా, వి ఏ, దయానంద్, వసంత, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.


జక్రాన్‌పల్లి: టీకాలు అందజేస్తున్న పశువైద్యాధికారి

జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇచ్చినట్టు మండల జూనియర్ పశు వైద్యాధి కారి శశిరేఖ తెలిపారు. గ్రామంలోని ఆవులకు గేదెలకు అన్నింటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇచ్చామని అన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గోపాల మిత్రులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్‌యూ అర్ధశతాబ్ద సభకు తరలిన కార్యకర్తలు



తరలివెళ్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి
పీడిఎస్‌యూ విద్యార్థి సంఘం ఏర్పడి 50 ఏళ్ళ అవుతున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే అర్ధ శతాబ్ద సభకు నిజామాబాద్ జిల్లా నుండి పిడిఎస్‌యూ కార్యకర్తలు గురువారం తరలి వెళ్లారు. తెలంగాణ యూనివర్సిటీ వద్ద పిడిఎస్‌యూ తొలితరం నాయకులు ఆకుల పాపయ్య, మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పిట్ల సరిత జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అర్ధ శతాబ్ద సభలో పిడిఎస్‌యూ విద్యార్థి సంఘం 50 ఏళ్ల ఉద్యమ చరిత్రలో విజయాలను, పోరాట అనుభవాలను కలబోసుకొని , ప్రభుత్వాలు విద్యారంగంలో తీసుకువచ్చే విద్య వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యలపై చర్చించుకొని నూతన ఉద్యమ కార్య చరణను రూపొందించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రిన్స్, రవీందర్, అక్షయ్, బిందు, ప్రణయ్, సాయి రామ్, ఆకాశ్, హ్యాన్మాండ్లు, విజయ్,నితిన్, ప్రణయ్, సృజన్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించాలి

- ఎంపీడీవో తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి



గ్రామాల్లో శానిటేషన్ పనులను, తడి చెత్త, పొడి చెత్త సేకరించి గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో తిరుపతిరెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆర్థిక, సామాజిక సర్వే నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మారుమూలంలో మంచి చదువులు అందించండి

నూతన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-మద్నూర్



మద్నూర్ మండలంలోని చిన్నతడగూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు కొత్తగా రావడంతో ఆ గ్రామపెద్దలు, గ్రామస్తులు కలిసి నూతన ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఖరగ్ గ్రామ అధ్యక్షులు మాధవరావు పటేల్, చిన్నతడుగూరు గ్రామ పెద్దలు మాట్లాడారు. ఈ మారుమూలంలో పిల్లలకు మంచి చదువులు అందించాలని నూతన ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.

బయో గ్యాస్, తడి పొడిచెత్తపై అవగాహన

- సిద్దిపేట పట్టణాన్ని సందర్శించిన మున్సిపల్ కమిషనర్లు

నవతెలంగాణ-ఆర్మూర్

సిడియం ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీల్లో భాగంగా సిద్దిపేట పట్టణాన్ని గురువారం సందర్శించినట్టు మున్సిపల్ కమిషనర్ రాజు గురువారం తెలిపారు. రాష్ట్రంలోని 10 మున్సిపాలిటీల నుండి కమిషనర్లు సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు.

ఇంటింటి చెత్త సేకరణ...

స్వచ్ఛ సిద్దిపేట వైపు అడుగులు వేయుటకు మొదలుపెట్టిన ఇంటింటి చెత్త సేకరణ విజయవంతం కావడం ప్రతి ఇంటి నుండి వెలువబడిన చెత్తను తడి, పొడి, హానికర వేరు చేసి ఇచ్చుటలో ప్రజలకు అవగాహన కల్పించడంలో సిద్దిపేట పురపాలక సంఘం విజయవంతమైందని అన్నారు. ప్రతిరోజు ఇంటి నుండి వెలువడిన చెత్తను ఏ రకంగా తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి ఇస్తున్నారో పురపాలక సంఘాల కమిషనర్లు, అధికారులు పరిశీలించారు. పట్టణంలో ప్రతి శుక్రవారం, మంగళవారం పొడి చెత్త మిగతా వారాల్లో తడి చెత్త వేరు చేసి ఇచ్చే విధానాన్ని పరిశీలించారు. 43వ వార్డులో పర్యటిస్తూ గృహ నివాసితులతో మాట్లాడి చెత్త వేరు చేయు విధానం అడిగి తెలుసుకున్నారు. విద్యావర్ధిని పాఠశాలలో విద్యార్థులతో, ఉపాధ్యాయులతో చెత్త వేరు చేయు విధానంపై మాట్లాడారు.

బయో గ్యాస్ ప్లాంట్ పరిశీలన

పట్టణంలో ఇంటింటి నుంచి సేకరించిన తడి చెత్తను సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో బుస్సాపూర్ లో ఏర్పాటు చేసిన గృహ వ్యర్థాల నుంచి సిఎన్జి ఉత్పత్తి చేసే బయో గ్యాస్ ప్లాంట్‌ను సందర్శించారు. గృహాల నుండి సేకరించిన మొత్తం తడి వ్యర్థాలను మొదట ప్లాంట్‌లో చూర్ణం చేస్తారని తెలిపారు. దానిని మూడు రోజుల పాటు ముందు ఉన్న ప్లాంట్‌లో నిల్వ చేస్తారని అన్నారు. తరువాత దానిని మరొక ట్యాంక్‌లోకి విడుదల చేస్తారని తెలిపారు. మీథేన్ గ్యాస్ ఉత్పత్తి అయ్యే ట్యాంక్‌లోకి సిబ్బంది సూక్ష్మజీవులను విడుదల చేస్తారని, మిథేన్ నుంచి సిఎన్‌జి వెలికితీసిన తర్వాత గ్యాస్‌ను సిలిండర్లలో నింపుతారని వారికి సిబ్బంది వివరించారు.



పలు అంశాలపై కమిషనర్లకు వివరిస్తున్న అధికారి

బయో మైనింగ్ ప్రక్రియ..

చెత్త సమస్య పరిష్కారానికి బుస్సాపూర్ రిసోర్స్ పార్క్‌లో చెత్తశుద్ధికి ఇప్పటికే బయోమైనింగ్ ప్రక్రియ జరుగుతోంది. ఈ బయో మైనింగ్ ప్రక్రియను అధికారులు పరిశీలించారు. ఈ చెత్త శుద్ధి ద్వారా వచ్చే జీవ ఎరువు- బయోఎర్త్.. పంటలకు ఎరువుగా పనికొస్తుందన్నారు. బయోమైనింగ్‌లో వెలువడే జీవ ఎరువును పరిసరాల్లోని రైతులకు అతి తక్కువ ధరలో అందిస్తున్నామని తెలిపారు. పాత బట్టలను దహనం చేసే ఇన్సినరేటర్‌ని, మానవ వ్యర్థాలను శుద్ధి చేసే (ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) పరిశీలించారు.

పొడి చెత్త సేకరణ కేంద్రం ...

హౌసింగ్ బోర్డ్ వద్ద ఉన్నటువంటి పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని డీఆర్‌సీసీ సందర్శించారు. పొడి చెత్త ఎంత వస్తుంది, వచ్చిన పొడి చెత్తను కంప్రెసర్ మిషన్ ద్వారా ముద్దగా తయారుచేసి విక్రయానికి తరలించడం వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు...

స్వచ్ఛ బడి సందర్శన

ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణతోపాటు ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం అన్ని హంగులతో నిర్మించిన స్వచ్ఛ బడిని అధికారులు సందర్శించారు. స్వచ్ఛబడి నిర్మాణంలో వ్యర్థాలతో రూపొందించిన ప్లాస్టిక్‌తో తయారైన ఇటుక, టైల్స్‌ను పరిశీలించారు. పాత బొంగులు, సైకిల్ రీమ్‌లతో స్వచ్ఛ బడిలో నిర్మించిన ప్రహరీ పరిశీలించారు. స్వచ్ఛ బడిలో చెత్త సేకరణ, చెత్తను తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరు చేయడం, చెత్తతో సంపదను సృష్టించడం, చెత్తతో ఇండ్లలోనే ఎరువుల తయారీపై అవగాహన కల్పించడం, వ్యర్థ సామగ్రితో వివిధ కళాకృత్తులకు రూపకల్పన, సేంద్రియ ఎరువులతో పూల మొక్కలు, కూరగాయలను సాగుచేయడం వంటి అంశాలపై అన్ని వర్గాలకు పాఠాలు బోధించే డిజిటల్ తరగతి గదిలో అధికారులు కూర్చుని పట్టణంలో జరిగే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానాలని వీక్షించారు. స్వచ్ఛ బడి సందర్శనకు వచ్చిన అధికారులకు జ్ఞాపికగా అగర్బత్తి (కొబ్బరి పీచుతో తయారయ్యాయి), స్టీల్ వాటర్ బాటల్, సేంద్రియ ఎరువు, కలము అందజేశారు. అనంతరం కోమటి చెరువు సందర్శించారు. కార్యక్రమంలో10 పురపాలక సంఘాల కమిషనర్లు డిఈఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, కాల్వలు, భవనాల పనులు నాణ్యతతో చేపట్టాలె

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ- కామారెడ్డి

ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బతిన్న రోడ్లు, కాల్వలు, భవనాల, తదితర పనులకు ప్రతిపాదించిన పనులను నాణ్యతతో చేపట్టాలని, పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కురిసిన వర్షాల వలన రోడ్లు, కాల్వలు, తదితర పనులకు ఆయా శాఖలు మరమ్మతులకు ప్రతిపాదించడం జరిగిందని, ఆ పనులను వేగవంతం చేయాలని అన్నారు. చేపడుతున్న పనులను నాణ్యతతో నిర్వహించాలని, ప్రతీ పనికి సంబంధించిన ఫోటోలు సమర్పించాలని తెలిపారు. ఆయా పనులు పూర్తి చేసి యుటిలైజేషన్ ధ్రువీకరణపత్రం సమర్పించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెరువులో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-ఎడపల్లి



మండల కేంద్రానికి చెందిన ఉడత నారాయణ (38) అనే యువకుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఎడపల్లి పోలీసులు కుటుంబీకులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణ ఈనెల 23న మధ్యాహ్న సమయంలో ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలేదు. బుధవారం సాయంత్రం నుండి కుటుంబీకులు బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ దొరకలేదు. గురువారం ఎడపల్లి సమీపంలో గల పులి చెరువు కట్ట వద్ద కుటుంబీకులతో పాటు పరిచయస్తులు గాలించగా నారాయణ మృతదేహం చెరువులో లభ్యమైంది. మృతుడు ఫ్రిడ్జ్ మెకానిక్‌గా నిజామాబాదులో పనిచేస్తూ కుటుంబ జీవనాన్ని సాగిస్తున్నాడు. మృతుని భార్య ఉడత లావణ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి కుమారుడు, కూతురు ఉన్నారు.

కులగణన సర్వేపై సమీక్ష

నవతెలంగాణ-బీబీపేట్

బీబీపేట్ మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సామాజిక స్థితి కులగణన 2011 సెన్సెస్ ప్రకారం జనాభా లెక్కలు చేసే దానిపైన సోషల్ ఎకనామిక్ సర్వే నిర్వహించేందుకు గురువారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఆకుల సత్యనారాయణ, ఎంపీడీవో బంతి పూర్ణచంద్రోదయ కుమార్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి నరేందర్, మండల విద్యాశాఖ అధికారి అశోక్, మండల సూపర్వైజర్ మంగ, ఐసిడిఎస్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకెపి సీసీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈజెహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌లో డాక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని ఈజేహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్‌లో ఎంబీబీఎస్ డాక్టర్ పోస్టులు (02) భర్తకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు సెంటర్ ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ డా.క్రిష్ణవేణి గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న ఉదయం 10గంటలనుంచి వచ్చే నెల 2వ తేది సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తులను నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలోని వెల్నెస్ సెంటర్‌లో అందజేయాలని పేర్కొన్నారు.

టీఎన్జీవోస్ మద్నూర్ తాలూకా కార్యవర్గ సభ్యుల ఎన్నిక

నవతెలంగాణ-మద్నూర్

కామారెడ్డి జిల్లా ఎంప్లాయిస్ జెఏసి చైర్మన్, అలాగే టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి అధ్యక్షతన టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా మద్నూర్ తాలూకా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మద్నూర్ తాలూకా యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పవన్ కుమార్, కార్యదర్శిగా రంజిత్ కుమార్, కోశాధికారిగా యు.విశాల్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా చంద్రకాంత్, దయానంద్, మహిళా ఉపాధ్యక్షులుగా కళావతి, సంయుక్త కార్యదర్శిగా దత్తు, పండరి, సౌమ్యశ్రీ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శంకర్, పబ్లిసిటీ సెక్రటరీగా శ్రీహర్ష, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కుషాల్, వెంకట్రాంరెడ్డి, అబ్దుల్ నయీమ్, అనిల్ ఎన్నికైనట్లు టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు, ఎన్నికల అధికారి యు.సాయిలు తెలియజేశారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులను మద్నూర్ తాలూకా బృందం శాలువాలు పుష్పగుచ్ఛములతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి బి సాయిలు, కోశాధికారి దేవరాజు, ఉపాధ్యక్షులు యు సాయిలు, ఎన్జీవోస్ ఎల్లారెడ్డి తాలూకా అధ్యక్షుడు కార్యదర్శులు మహిపాల్, శరన్. బాన్సువాడ తాలూకా అధ్యక్షులు శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మద్నూర్ తాలుకాకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎన్నికైన మద్నూర్ తాలూకా కమిటీ

నుడా చైర్మన్‌కు కురుమ సంఘం నేతల సన్మానం



సన్మానిస్తున్న కురుమ సంఘం నేతలు

నవతెలంగాణ-పొతంగల్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ అధ్యక్షులు, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కేశ వేణు నిజామాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో నిజామాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయంలో ఆయనను పొతంగల్ మండల కురుమ సంఘం ప్రతినిధులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోతంగల్ ఉపాధ్యక్షులు హంగర్గ ఈరుగోండ, సాయిలు టెంట్‌హౌస్, రిపోర్టర్ సింహాద్రి, సుంకిని సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ గ్రంథాలయాన్ని సందర్శించిన రాష్ట్ర చైర్మన్



మాట్లాడుతున్న గ్రంథాలయ రాష్ట్ర చైర్మన్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని గ్రంథాలయాన్ని "గ్రంథాలయ స్టేట్ చైర్మన్ రియాజ్ గురువారం సందర్శించారు. లైబ్రరీలో ఉన్న వివిధ పోటీ పరీక్షల పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో మాట్లాడారు. లైబ్రరీలో ఉన్న వసతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా టాయిలెట్ సమస్య ఉందని చెప్పగా, వెంటనే స్పందించిన ఆయన టాయిలెట్లు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలి

- ఆర్.ఆర్.ఫౌండేషన్ డైరెక్టర్ పైడి సుచరిత రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్/ కంఠేశ్వర్

పోలియో రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని అర్.అర్.ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి అన్నారు. గురువారం పోలియో డే సందర్భంగా మాట్లాడుతూ.. పోలియో రహిత భారత్‌గా 2014లో డబ్ల్యూఎచ్ఓ ప్రకటించిందని అప్పటి నుంచి పోలియో లేని భారత్‌గా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ పోలియో రహిత సమాజం కోసం భాగస్వామి కావాలని, పోలియో వ్యాక్సిన్‌పై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు.

కంఠేశ్వర్: పోలియో నిర్మూలనలో రోటరీ క్లబ్ కీలక పాత్ర పోషించినట్లు నిజామాబాద్ క్లబ్ అధ్యక్షుడు విజయరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రపంచ పోలియో దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 సంవత్సరాలుగా రోటరీ క్లబ్ పోలియో నిర్మూలనకు పాటుపడు తుందన్నారు. కార్యక్రమంలో హరిచరణ్ విద్యాలయ విద్యార్థులు, రాజస్థాని శిక్షాసమితి అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్ అగర్వాల్, వల్లభ సారిడా, క్లబ్ కార్యదర్శి గంగారెడ్డి, బాబురావు, నర్సింగ్ రావు, రమేష్, రాజ్ కుమార్ సుబేదార్, ప్రకాష్, సతీష్, గోపాల్ సోని, శ్రీరాంసోని తదితరులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్: ర్యాలీని ప్రారంభిస్తున్న పలువురు

మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి

- ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి

పోలీసుల సంస్మరణ (అమరుల దినోత్సవం)లో భాగంగా ఈనెల 25న (నేడు శుక్రవారం) బోధన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. రక్తదానం చేయాలనుకునేవారు మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం లయన్స్ క్లబ్ నవ నాథపురం ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్ర మంలో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్‌ను అరికట్టడానికి తీసుకో వలసిన జాగ్రత్తలను వివరిం చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చెరుకు పృథ్వీరాజ్, అంబల్ల తిరుపతి ,బైరి శ్రీధర్ ,శశిధర్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .



అవగాహన కల్పిస్తున్న లయన్స్ ప్రతినిధులు

28న చలో కామారెడ్డి ధర్మ యుద్ధ మహాసభ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న హలో మాదిగ చలో కామారెడ్డి పేరిట ధర్మ యుద్ధ మహాసభ నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని రాష్ట్రాలకు అధికారాలు ఇచ్చినప్పటికీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయన తీరును నిరసిస్తూ తక్షణమే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ 28వ తారీఖు నాడు కామారెడ్డిలోని ఈఎస్ఆర్ గార్డెన్‌లో ధర్మ యుద్ధ మహాసభ నిర్వహిస్తున్నామని ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. వర్గీకరణకు మద్దతు తెలిపేవారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్ దాస్, తిమోతి, పర్వయ్య, మానేయ, మహిళా అధ్యక్షురాలు విట్టవ, లక్ష్మి, మానెవ, పుష్పమాల తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు